శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 24 మే 2022

సీతారామ శాస్త్రి గారి అక్షరాలు నిత్య చైతన్య కిరణాలు

శతఘ్ని న్యూస్: కవి తన రచనల ద్వారా అమరత్వం పొందుతాడు. తను భౌతికంగా లేకపోయినా తను సమాజానికి అందించిన అక్షర కిరణాల ద్వారా స్ఫూర్తినిస్తాడు అని శ్రీ పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. పంచ భూతాలలో కలసిపోయినా రాబోయే తరానికి దిశానిర్దేశం చేస్తూనే ఉంటారని అన్నారు. అలాంటి ఒక గొప్ప కవి శ్రీ 'సిరివెన్నెల' సీతారామ శాస్త్రి అని, ఆయన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఒక ప్రకటనలో నమస్సుమాంజలి తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ ఏమన్నారంటే..

శ్రీ సీతారామ శాస్త్రి జయంతి సందర్భంగా విడుదలైన 'సిరివెన్నెల సీతారామ శాస్త్రి సమగ్ర సాహిత్యం' మొదటి సంపుటి చూశాక – ఆ అక్షర తపస్విని మొదటిసారి 'రుద్రవీణ' సినిమా సమయంలో కలసిన సందర్భం గుర్తుకు వచ్చింది. అన్నయ్య శ్రీ చిరంజీవి గారు నటించిన ఈ సినిమాకు శ్రీ నాగబాబు అన్నయ్య నిర్మాతగా ఉన్న ఈ చిత్రానికి నేను సహ నిర్మాతగా ఉంటూ నిర్మాణంలో పాలుపంచుకొన్నాను. ఆ సందర్భంలో శ్రీ శాస్త్రితో భేటీ ఆయ్యేవాణ్ణి. ఆ చిత్రంలో 'చుట్టూపక్కల చూడరా చిన్నవాడా' పాటలో చివరి చరణం ఇప్పటికీ నన్ను వెంటాడుతూనే ఉంటుంది. నువ్వతినే ప్రతి ఒక మెతుకు ఈ సంఘం పండించింది/ గర్వించే ఈ నీ బ్రతుకు ఈ సమాజమే మలిచింది/ ఋణం తీర్చు తరుణం వస్తే తప్పించుకుపోతున్నావా/ తెప్ప తగలబెట్టేస్తావా ఏరు దాటగానే – అనే ఈ పంక్తులుననెన్నెంతో ప్రభావితం చేశాయి. ఇప్పటికీ నా బాధ్యతను గుర్తు చేస్తూ ఉంటాయి. నన్ను నిలబెట్టిన ఈ సమాజానికి రుణం తీర్చుకోవడం నా విధిగా భావిస్తాను. జనసేన పార్టీ పక్షాన కౌలు రైతులకు భరోసా ఇచ్చి ఆర్థిక సాయం చేయడం కూడా నా బాధ్యతే. మనకున్నది పదిమందికీ పంచాలి – అది ప్రకృతి ధర్మం అనే విషయాన్నీ రుద్రవీణలోని 'తరలిరాద తనే వసంతం..' అనే పాటలో వినిపించారు. 'పంచే గుణమే పోతే – ప్రపంచమే శూన్యం/ఇది తెలియని మనుగడ కథ – దిశనెరుగని గమనము కద' అనే పంక్తులలోని భావాన్ని అందరం తెలుసుకోవాలి. ఏరు దాటాకా అవసరం తీరిందని తెప్ప తగలబెట్టే ఆలోచనలతో బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవారు ఒకసారి శ్రీ శాస్త్రి సాహిత్యాన్ని చదివి అర్థం చేసుకోవాలి.

శ్రీ సీతారామ శాస్త్రి రచనలన్నిటిలో కవిగా ఆయనలోని సామాజిక బాధ్యత కనిపిస్తుంది. సమాజానికి బాధ్యతలు గుర్తు చేసే దృక్పథం అందులో నిక్షిప్తమై ఉంటుంది. ఆయన అక్షరాలు నిత్య చైతన్య కిరణాలు. శ్రీ శాస్త్రి రచనలలోని గాఢతను చెబుతూ కవిగా ఆయన్ని మరింత అర్థం చేసుకొనేలా చేశారు శ్రీ త్రివిక్రమ్. ఆయనకు నా కృతజ్ఞతలు. 'సిరివెన్నెల సీతారామ శాస్త్రి సమగ్ర సాహిత్యం' అందిస్తున్న 'తానా' బృందానికి నా హృదయపూర్వక అభినందనలు అని అన్నారు.

దమ్ముంటే ప్రజల కష్టాలు తీర్చండి !

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం కంబాల రాయుడు పేటలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ ఆత్మీయ సభ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి సత్యనారాయణ, పేడాడ రామ్మోహన్ రావు విచ్చేశారు, గ్రామ జనసైనికులు మరియు మూగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానం నచ్చి ఆ గ్రామంలో సుమారు 100 కుటుంబాలు జనసేన పార్టీ కండువా వేసుకుని బొలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. నియోజకవర్గ జనసేన నాయకులు మరియు జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

జనసైనికుని పై రౌడీషీట్ ఎత్తివేయాలని ఎస్పీకి వినతిపత్రం

శతఘ్ని న్యూస్: టెక్కలి జనసైనికుడు మెట్ట అవినాష్ పై ఇటీవల నమోదు చేసిన రౌడీషీట్ ను ఖండిస్తూ నేడు శ్రీకాకుళంలో జరిగిన స్పందన గ్రీవిన్స్ లో టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో అమూదాలవలస ఇంచార్జ్ రామ్మోహన్, పాతపట్నం ఇంచార్జ్ చైతన్య, శ్రీకాకుళం ఇంచార్జ్ సర్వేశ్వరరావు లు జిల్లా ఎస్పి శ్రీమతి రాధికని కలసి తమ నిరసనను తెలియజేసి వెంటనే అవినాష్ పై రౌడీషీట్ ను రద్దు చేయాలని కొరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు విశ్వక్సేన్, గురు ప్రసాద్, కొండా ఉదయ్, యాదవులు, హరి తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 24 మే 2022



పవన్ కళ్యాణ్ ను సిఎం చేయడమే మా లక్ష్యం: రవణం స్వామినాయుడు

★మెగాభిమానులు ఇకపై క్షేత్రస్థాయిలో పవన్ కళ్యాణ్ తో నడుస్తారు.. రవణం స్వామినాయుడు
అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు

శతఘ్ని న్యూస్: అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఆదివారం మెగాభిమానుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్ర చిరంజీవి యువత&అఖిల భారత చిరంజీవి యువత అన్ని జిల్లాల అధ్యక్షులు, ముఖ్యమైన మెగానాయకులతో సమావేశం నిర్వహించి 2024లో పవన్ కళ్యాణ్ ను సిఎం చేయడమే లక్ష్యం దిశగా పవన్ కళ్యాణ్ తో కలసి నడవాలని దిశా నిర్దేశం చేశారు.



యద్భావం తద్భవతి

శతఘ్ని న్యూస్: భీష్మ పితామహుడు తన జీవితంలో ఒకేఒక్క పెద్ద తప్పు చేశాడు. సరైన టైంలో కోపం ప్రదర్శించలేదు. ద్రౌపదిని వివస్త్రను చేసినపుడు.
జటాయువు జీవితం ధర్మానికి ప్రతినిధిగా నిలిచింది. తను సరైన టైంలో కోపం ప్రదర్శించింది. సీతమ్మను రావణుడు అపహరిస్తున్నప్పుడు అతని నుంచి విడిపించడానికి ప్రయత్నం చేసింది, సమయం వచ్చినప్పుడు ఇద్దరూ చనిపోయారు, కానీ.. భీష్ముడు బాణాల మంచంపై మరణించాడు.. మరి జటాయువు మాత్రం శ్రీరాముని ఒడిలో మరణించింది. మీరొక విషయం గుర్తుచేసుకోవాలి.. నైతికత, నీతికోసం కోపం ప్రదర్శించాల్సిన పరిస్థితి వస్తే.. కోపం అనేది ఆశీర్వాదంగా మారుతుందని మన వేదాలు చెబుతున్నాయి. అంతేకాదు, మరోవైపు నీతి, నైతికత కాపాడుకోలేనప్పుడు ఓర్పు అనేది శాపంగా మారుతుందని మన వేదాలు చెబుతున్నాయి. కొందరు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లో కేవలం భావోద్వేగమైన్ కోపం మాత్రమే చూస్తున్నారు గానీ, దాని వెనక ప్రస్తుత రాజాకీయ నాయకుల వ్యవహారశైలి పట్ల మనోవేదనను అర్థం చేసుకోలేకపోతున్నారు. అందరిలా పవన్ కళ్యాణ్ కూడా విలాసవంత జీవితం గడపొచ్చు తనను ఇంత ఆదరించి ఇచ్చిన స్టార్డం ని తిరిగి సమాజానికి సేవ రూపంలో తనవంతు చేయడానికి బాధ్యతగా పార్టీ పెట్టి నడిపిస్తున్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు పైబడినా ప్రస్తుత రాజకీయ నాయకుల తీసుకునే నిర్ణయాలతో పేదవాడు పెదవాడుగానే మిగిలిపోయాడు. ధనవంతుడు ఇంకా ధనవంతుడు అవుతున్నాడు. ధనవంతులు రాజ్యమేలుతున్నారు. చట్టాలు, న్యాయం బలవంతులకు బలహీనంగానూ బలహీనులకు బలంగాను పనిచేస్తున్నాయని ఆయన కొన్ని దశాబ్దాలుగా వ్యధ చెంది ఆలోచించారు. పవన్ కళ్యాణ్ తప్పు చేసినా తల నరికే చట్టం రావాలంటున్నారు. తన చుట్టూ సామాన్యులకు అన్యాయం జరుగుతుంటే సహించలేనప్పుడు కోపం రావడం సహజ ప్రక్రియ.. జాతిని చైతన్యం చేసేటప్పుడు ఆవేశం ఉండాలి.. ఒక్క కోపమే కాదు మనిషిలో ఉండాల్సిన అన్నీ కోణాలు ఆయన్ని నిశితంగా గమనిస్తే కనబడతాయి. అందుకోసం ఆయన ప్రసంగాలు కొన్ని శ్రద్ధగా చూసి వింటే మిగిలిన రాజకీయ నాయకులకు ఈయనకు ఉన్న వ్యత్యాసం తెలుస్తుంది. ఆయనలాంటి మానవత్వం ఉన్న మరో నాయకుడు కనుచూపుమేర భూతద్దం పెట్టి వెతికినా కనబడరు.

గోపాలకృష్ణ,
రాజేంద్రనగర్ నియోజకవర్గం

జనసేన వీర మహిళల సభ

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కృష్ణా జిల్లా వీర మహిళల మీటింగు కానూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, అక్కల రామ మోహన రావు (గాంధి), అమ్మిశెట్టి వాసు, బండి రామకృష్ణ, పోతిరెడ్డి అనిత, శౌజన్య, లక్ష్మి సరస్వతి, విజయలక్ష్మి తదితరులు వీర మహిళలు పాల్గొన్నారు.

జనసేన తరపున తగు సహాయం చేస్తాం

శతఘ్ని న్యూస్: విశాఖ జిల్లా, చోడవరం నియోజకవర్గం, ద్వారకానగర్ కాలనీ నందు 50 సంవత్సరాలకు ముందు నుండి ప్రభుత్వ స్థలములో సుమారు 300 నిరుపేద కుటుంబాలు నివాసం ఏర్పరుచుకొని జీవనం సాగిస్తూ ఎన్నో ఏళ్లగా ఇళ్ల పట్టాలు కోసం అధికారులను, ప్రజా ప్రజాప్రతినిధులను వేడుకొంటూ వస్తున్నారు. వీరికి పట్టాలు ఇస్తామని మోసపూరిత వాగ్దానములు ఇస్తూ రాజకీయ పార్టీలు వారి ప్రతినిధులు ప్రతి ఎన్నికల్లో వీరిని ఓటుబ్యాంక్ రాజకీయాలకు వాడుకొంటూ వస్తున్నారు. 20 ఏకారముల భూమిపై భూ రాబందుల కళ్ళు పడి ఈ భూమి ప్రయివేట్ స్థలమని పలు కేసులు కోర్టులనందు వేస్తూ వీరిని వేధిస్తున్నారు . రెవిన్యూ వారితో కలసి ఈ స్థలమును కబ్జా చెయ్యడానికి దౌర్జన్యంగా భూమిని ఆక్రమిస్తున్నారు. ఈ స్థలములో గతములో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొరకు గతంలో రెండు భావనములను కట్టియున్నారు అలాగే సిమెంట్ రోడ్ మరియు అన్ని ఇళ్లకు కరెంట్, మంచినీరు సదుపాయము ప్రభుత్వము కల్పించింది. అలాగే రెండు స్మశానములు ఒక డంపింగ్ యార్డ్ కూడా ఇందులో ఉన్నాయి. ఇప్పుడు అకస్మాత్తుగా ఇది ప్రైవేట్ భూమి అని కొందరు కబ్జాదారులు వస్తే వారిని ప్రభుత్వం నిరోధించకుండా ఉండడం అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా వారికే వంతపాడడం వలన సదరు నిరుపేదలు తీవ్ర మానసిక వేదనతో ఉన్నారు. నియోజకవర్గ జనసేన ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు వారిని కలసి ఎట్టి పరిస్థిల్లో వారిని ఇక్కడనుండి కదలకుండా చూసి పేదలకు న్యాయం చేస్తామని అవసరమయితే పార్టీ తరపున న్యాయ పోరాటం కోసం అవసరమగు సహాయం చేస్తామని ఎవ్వరి బెదిరింపులకు భయపడవద్దని వారికి అండగా జనసేన ఉంటుందని కాలనీ అంతా పర్యటించి వాస్తవ పరిస్థితిని తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూనూరు మూలునాయుడు, మైచర్ల నాయుడు, బలిజ మహారాజు చోడవరం టౌన్ అధ్యక్షులు కర్రి రమేష్, వీరమహిళా అధ్యక్షురాలు ఎన్ రమాదేవి ముఖ్య నాయకులు గంగునాయుడు ఎన్.వి.కె కుమార్, టి రమేష్, మంగా శ్రీను, యడ్ల రామమూర్తి, భూషణం, పిల్లా అప్పల నాయుడు సిహెచ్ కిషోర్, బిఎల్ శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 24 మే 2022



కౌలు రైతు కుటుంబానికి జనసేన భరోసా

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, గిద్దలూరు నియోజకవర్గం కంభం గ్రామంలో తెలుగు వీధికి చెందిన కుంకుమ శేషవలి వ్యవసాయభూమి కౌలుకు తీసుకొని వ్యవసాయంలో పంట పండక నష్టం వచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు భారంతో వత్తిడికి గురయ్యి గుండెపోటుతో చనిపోయిన విషయం తెలుసుకొన్న జనసేన నాయకులు జనసేన పార్టీ ఇంచార్జీ బెల్లంకొండ సాయిబాబు కుటుంబ సభ్యులను కలసి వారికి నేను మీ పిల్లల చదువుకు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కనీస అవసరాలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా కార్యదర్శి లంకా నరసింహా రావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాలరంగయ్య, కంభం మండల అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాద్, రంగనాయకులు, అప్పనబోయిన వెంకటయ్య, శ్రీపతి ప్రసాద్, షేక్ హాజ్మతుల్ల, షేక్ శుభాని, దందే నాగార్జున, ఈదర శివశంకర్, ఓబులేసు, సందు నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కీమ్మి గ్రామంలో గర్భాన పర్యటన

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, కీమ్మి గ్రామంలో జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు పర్యటించారు. ఈ సందర్భంగా రైతులను కలిసి పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రలో బాగంగా 3000 మంది కౌలు రైతులు చనిపోయారని, వాళ్ల కుటుంబాలను నేరుగా పరామర్శించి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. అలాంటి నాయకుడిని కాపాడు కోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే వివిధ విషయాలు గురించి వివరించి వాళ్లకు అవగాహన కల్పించారు. అలాగే వృద్ధులతో మాట్లాడుతూ.. సామాన్యులకు న్యాయం జరగాలంటే, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. అలాగే జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసు అని ఆయన అన్నారు. గాజు గ్లాస్ గుర్తుకే ఓటు వేసి భావితరాల భవిష్యత్ కు శ్రీకారం చుట్టాలని ప్రజలకు వృద్ధులకు యువతకు ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసెన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

వైసీపీ పతనానికి ప్రజా చైతన్యమే నాంది అవుతుంది: ఆళ్ళ హరి

శతఘ్ని న్యూస్: వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని.. ఇచ్చిన హామీలు.. ఆగిన పథకాలు.. పెరిగిన చార్జీలు.. పెంచిన పన్నులు.. జరగని అభివృద్ధిపై ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో వైసీపీ నేతలు పలాయనం చిత్తగిస్తున్నారని.. మూడేళ్ళ వైసీపీ అరాచక పాలనపై ప్రజల్లో పెల్లుబుకుతున్న చైతన్యమే వైసీపీ పతనానికి నాంది అవుతుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గడప గడపకి కార్యక్రమంలో ప్రజల్లో ప్రశ్నించేతత్వం పెరగటం శుభపరిణామమన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడేళ్ళకి మేము గుర్తొచ్చామా అని వైసీపీ నేతల్ని ప్రజలు నిలదీయటంలో తప్పేమీ లేదన్నారు. మాట్లాడితే మాది సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే వైసీపీ నేతలు సంక్షేమం పేరుతో చేసే దోపిడీని ప్రజలు గ్రహించారన్నారు. ఒక చేతికి పావలా ఇచ్చి పన్నులు వేసి, చార్జీలు పెంచి మరో చేతితో రూపాయి పావలా లాక్కుంటున్న వైసీపీ ద్వంద పరిపాలనను ప్రజలు గ్రహించే వైసీపీ నేతల్ని ఎక్కడికెక్కడ నిలదీస్తున్నారని ధ్వజమెత్తారు. తమ గడప తొక్క వద్దు అంటూ నేతల మొహం మీదే తలుపులు వేస్తున్నారు అంటే ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత అసంతృప్తి నెలకొందో అర్థం అవుతుందన్నారు. తమ సమస్యల్ని వినే నాధుడే లేడని, తమ గోడు మీకు చెప్పినా ఒక్కటే గోడకు చెప్పినా ఒక్కటే అని నేతలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అంటే పరిపాలన ఏ విధంగా ఉందొ తెలుస్తుందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి వెన్నుదన్నుగా నిలిచిన దళిత, ముస్లిం, మైనారిటీ, బీసీ, కాపుల వర్గాలన్నింటి వెన్నుని వైసీపీ నేతలు విరిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు అందాల్సిన 27 పథకాలకు వైసీపీ ప్రభుత్వం తిలోదకాలు ఇవ్వటం దళితులను నిలువునా దగా చేయటమేనన్నారు. ముస్లింలకు సంభందించిన దుల్హన్ పథకం, ఇస్లాం బ్యాంక్, విదేశీ విద్యాలంటి ఎన్నో పథకాలను వైసీపీ తుంగలోతొక్కిందని ఇది పేద ముస్లింలకు గొడ్డలిపెట్టు లాంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో దళితులు, ముస్లింలు, బీసీలు, కాపులు నేతల్ని నిలదీయటంతో సమాధానం చెప్పలేని దుస్థితిలో గడప గడప కార్యక్రమాన్ని తూ.. తూ.. మంత్రంగా కానిస్తున్నారన్నారు. మరోవైపు మౌలిక వసతులు కల్పించటంలో పూర్తిగా విఫలమయ్యారని.. అభివృద్ధి అనేమాటని వైసీపీ పరిపాలనా నిఘంటువులో నుంచి తీసేసారా అంటూ.. మహిళలు నేతల్ని నిలదీయటం హర్షించదగ్గ పరిణామమన్నారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా ప్రవర్తించే వైసీపీ నాయకులు ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నల దాడిని తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతల అలసత్వాన్ని, అసమర్థతను, అవినీతిని ప్రజలు ఎత్తి చూపిస్తున్న తరుణంలో వైసీపీ కులమతాల గొడవలు పెట్టే రాక్షస క్రీడలకు తెరతీసే ప్రమాదం ఉందని, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు మరింత జాగరూకతతో ఉండాలని ఆళ్ళ హరి కోరారు. రాష్ట్రంలో నిర్వీర్యం అయిన వ్యవస్థల్ని గాడిలో పెట్టి అవినీతిరహిత సుపరిపాలన అందించేందుకు ప్రజలు జనసేనను ఆశీర్వదించాలని ఆళ్ళ హరి కోరారు. సమావేశంలో మైనారిటీ నాయకులు షర్ఫుద్దీన్, దళిత నాయకులు కొనిదేటి కిషోర్, పమిడి పవన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు సమస్యపై ఛైర్ పర్సన్ కు జనసేన కౌన్సిలర్లు ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా అమలాపురం పురపాలక సంఘం పరిధిలో 6,7,9 వార్డులజనసేన కౌన్సిలర్లు వార్డుల్లో తాగు నీరు సమస్యపై ఛైర్ పర్సన్ కు ఫిర్యాదు చేసారు. అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో మంచి నీటి పైప్ లీకేజీ కారణంగా మంచి నీటి సమస్య ఏర్పడిందని, పురపాలక అధికారులు తెలియజేస్తే తాత్కలిక మరమ్మత్తులు చేసారని, అయినా తాగు నీరు సరిగా రావడం లేదన్నారు. వేసవిలో నీటి ఎద్దడి సమస్య మరింత ఎక్కువ అవుతుందన్నారు. వార్డులో ప్రజలు నీటి సమస్య పైతమకు విన్నవించి నట్టు తెలిపారు. ఛైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణిని కలిసిన వారిలో జనసేన కౌన్సిలర్లు పిండి అమరావతి (6వార్డ్), గండి దేవి హారిక (7వార్డ్), గొలకొటి విజయలక్ష్మి (9వార్డ్), వార్డుల ప్రజలు ఉన్నారు.

కౌన్సిల్ సమావేశంలో చర్చించబోయే అంశాలపై చర్చ

శతఘ్ని న్యూస్: విశాఖపట్నం, జీవీఎంసీ జనసేన పార్టీ ఫ్లోర్ ఛాంబర్లో ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద రెడ్డి, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అధ్వర్యంలో రానున్న 26.05.2022 జరగబోయే కౌన్సిల్ సమావేశానికి సోమవారం కొన్ని అంశాల మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా ఉత్తర నియోజకవర్గ ఇంచార్జి పసుపులేటి ఉషాకిరణ్, భీమిలి ఇంచార్జి పంచకర్ల సందీప్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

త్రాగునీటి పరిష్కారంలో జనసేన విజయం

శతఘ్ని న్యూస్: నంద్యాల జిల్లా, బనగానపల్లి నియోజకవర్గం, కోవెలకుంట్ల పట్టణంలో.. తాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ సమస్య పరిష్కారం దిశగా బనగానపల్లి జనసేన నాయకులు పత్తి సురేష్, జిల్లా ప్రచార నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నబాబు, నాయకులు గురప్ప, బోధనం ఓబులేసు, నాగప్రసాద్, చిన్న కిట్టు, వేణు, అభిలాష్, విజయ్, హర్ష ఆధ్వర్యంలో త్రాగునీటి కోసం ఇబ్బందిపడుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరడంతో వారు కూడా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. పట్టణంలోని శ్రీరామనగర్ (దాసరి వీధి) లో మినరల్ వాటర్ ప్లాంట్ దాదాపు ఐదు సంవత్సరాల నుండి పని చేయకపోవడంతో అక్కడి ప్రజలు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి, అలాగే ప్రైవేటు ప్లాంట్స్ నీటిని కొనుక్కుంటున్నారు. ఈ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో ప్లాంట్ కు మరమ్మత్తులు చేయడంతో నీటి సరఫరా యధావిధిగా జరుగుతున్నది. త్రాగునీటి సమస్యను పరిష్కరించినందుకు అధికారులు, నాయకులకు జనసేన పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 24 మే 2022

జనసేన కార్యకర్తలకు వై శ్రీనివాస్ చేయూత

★జనసేన పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు వై శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం నగరం 35 వార్డు కొర్లమ్మలపేటకు చెందిన పడాల శివాజీ 2019 ఎలక్షన్ లో పార్టీ కోసం కష్టపడి పనిచేసారు. తదనంతరం ఆరోగ్యం సహకరించని కారణంగా తిరగలేకపోతున్నానని రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు వై శ్రీనివాస్ కు తన ఆరోగ్య సమస్య వివరించి.. తనకు నెలకు మందుల నిమిత్తం చాలా ఖర్చు అవుతుంది అని విన్నవించుకున్నారు. శివాజీ కష్టానికి చలించిన వై శ్రీనివాస్ మందుల నిమిత్తం 10,000/– ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఏ అవసరం వచ్చినా శివాజీ ని అన్ని విధాల ఆదుకుంటాం అని వై శ్రీనివాస్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యాదర్శులు జామి సత్యనారాయణ, తేజోమూర్తుల నరసింహమూర్తి, నగర ఉపాధ్యక్షులు దాసరి గురునాధరావు, ప్రధాన కార్యదర్శి షేక్ భాషాలిమ్రా, కార్యాదర్శి కప్పల సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

భీముని పాలెం ఉపాధి కూలీలతో కరిమజ్జి మల్లీశ్వారావు భేటి..!

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, భీముని పాలెం గ్రామం చెరువులలో సోసైటి బ్యాంకు మాజీ చైర్మన్ మరియు జనసేన పార్టీ నాయకులు కరిమజ్జి మల్లీశ్వారావు, కృష్ణాపురం పంచాయతీ యంపీటిసి అభ్యర్థి పోట్నూరు లక్ష్మునాయుడు మరియు పతివాడిపాలేం జనసేన పార్టీ నాయకులు రెడ్డి వెంకటరమణ కలిసి ఉపాధి కూలీలతో మాట్లాడుతూ.. వారిని నేరుగా పలకరిస్తూ.. ఘనంగా పవనన్న ప్రజాబాట చేపట్టారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యం అంటూ.. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు చేపట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా.. సోమవారం నియోజకవర్గంలో ప్రతి చెరువులో ఉన్న ప్రజలను కలవడం జరిగింది. ఇంటింటికి తిరిగే పవనన్న ప్రజాబాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి 48 రోజులు పాటు సుదీర్ఘంగా ప్రజలు దగ్గరకు వెళ్లి పలు కుటుంబాలను పలుకరిస్తూ.. ముందుకు సాగడం జరిగింది.

ఈ సందర్భంగా కరిమజ్జి.మల్లీశ్వారావు, పోట్నూరు లక్ష్మునాయుడు, రెడ్డి వెంకటరమణ, మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేసుకోవాలనే లక్ష్యంతో తాము ప్రారంభించిన పవనన్న ప్రజాబాటకు ప్రజలనుండి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇద్దాం అని ఓటేసిన వారెవరూ ఈసారి వైసిపి కి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో భీముని పాలెం గ్రామ పెద్దలు, మహిళలు, మెహన్ రావు, మేఖేల్, కూర్మారావు, శ్రీరాములు, మహేష్, సీతయ్య, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా జనసేన పార్టీ మహిళా సమీక్షా సమావేశం

శతఘ్ని న్యూస్: కర్నూలు జిల్లా జనసేన పార్టీ మహిళా సమీక్షా సమావేశంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు శ్రీమతి పెండ్యాల శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనసేన పార్టీలో మహిళలకు ఉన్నత స్థానాన్ని పవన్ కళ్యాణ్ కల్పించారని.. ఈ అవకాశాన్ని, గౌరవాన్ని నిలబెట్టుకుంటూ.. జనసేన పార్టీని మహిళలు ముందుండి నడపాలని.. ఇది జనసేన పార్టీ అధికారంలోకి రావడం కోసమే కాదని.. రాష్ట్ర భవిష్యత్తు కోసం, పిల్లల బంగారు భవిష్యత్తు కోసం జనసేన పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని లేదంటే ఈ ప్రభుత్వం వల్ల మహిళలు ఎక్కువ నష్టపోతున్నారని మహిళలను నమ్మించి మీఅన్నను, తమ్ముడినని, మి పిల్లలకు మేనమామనని అమ్మ ఒడి పథకంలో 2000 రూపాయల కోత విధిస్తున్నాడని.. ఇది కోతల ప్రభుత్వం అని తెలియజేస్తూ.. ఆత్మహత్య చేసుకున్న రైతులకు పాస్ బుక్ లేదు, కౌలు కార్డు లేదన్న సాకుతో ప్రభుత్వం నుండి రావలసిన డబ్బును ఏదో ఒక సాకుతో ఆపి ప్రజలను వంచించి ఈ వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ వైసీపీ ప్రభుత్వ మోసపూరిత నిర్ణయాలు, విధానాలు ప్రజలకు తెలియజేస్తూ.. జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ప్రతి మహిళనుకోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యులు హసీనా బేగం, పసుపులేటి పద్మావతి, జ్యోతి, పాణ్యం నియోజక వర్గ ఇన్చార్జ్ చింత సురేష్ బాబు, నాయకులు నక్కల మిట్ట శ్రీనివాస్, అనంతపురం జిల్లా మహిళా నాయకురాలు కాశేట్టి సావిత్రి తదితరులు పాల్గొనడం జరిగింది.

విన్నా వాసు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం, స్థానిక 36 వ వార్డు జనసైనికుడు దుర్గాప్రసాద్ కు రెండు నెలల కిందట ప్రమాదం జరిగి తలకు గాయం అయింది.

అతని కుటుంబానికి నెలరోజులు సరిపడా నిత్యవసర సరుకులు జనసేన పార్టీ రాజమహేంద్రవరం నగర కార్యదర్శి విన్నా వాసు మరియు వారి మిత్రబృందం సహకారంతో అనుశ్రీ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జనసేన పార్టీ రాజమహేంద్రవరం నగర ఇంచార్జ్ వర్యులు అనుశ్రీ సత్యనారాయణ దుర్గాప్రసాద్ కు 5,000/–రూపాయల నగదు ఆర్థిక సాయం అందించారు. అనుశ్రీ సత్యనారాయణ గతంలో కూడా దుర్గా ప్రసాద్ కు 5,000/–రూపాయల నగదు ఆర్థిక సహాయం చేశారు. అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ విన్నా వాసు మరియు వారి మిత్రబృందం చేసినటువంటి ఈ సేవా కార్యక్రమం వల్ల ఇంకొంతమంది ముందుకు వచ్చి తగు సహాయం అందించే అవకాశం ఉందని అన్నారు వాసు మరియు వారి మిత్రబృందం చేసిన ఈ సేవా కార్యక్రమం మరువలేనిదని కొనియాడారు. జనసేన పార్టీ దుర్గా ప్రసాద్ కు అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నన్ను సంప్రదించవచ్చు అని అనుశ్రీ అన్నారు. నగర కార్యదర్శి విన్నావాసు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహాయం అందించిన నాగు, అశ్విని రాజు, లీల, నాగేంద్ర, ప్రసాదు ఉమా శంకర్, టైలర్ కృష్ణ, సురేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి గడ్డం నాగరాజు, నగర కార్యదర్శి అల్లాటి రాజు, నగర సంయుక్త కార్యదర్శులు ఫణి, ఠాగూర్,మరియు జనసైనికులు వెంకటేష్, సురేష్, శివ, నాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 24 మే 2022

జనసేనపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన కాంతిశ్రీ

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, లోపెంట పంచాయతీకి చెందిన జనసేనపార్టీ కుటుంబ సభ్యులు సబ్బవరపు గౌరీశంకర్, తండ్రికి గతంలో మందుగుండు సామగ్రి పేలి తన చేతికి తీవ్ర గాయమైన విషయం తెలిసి వాళ్ళ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి, అలాగే అదే గ్రామంలో జనసేన వీరమహిళ నాయన లావణ్య తల్లి, నాయన లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలకు జనసేనపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకురాలు కాంతిశ్రీ. ఈ కార్యక్రమంలో లోపెంట నాయకులు దుర్గారెడ్డి, మీసాల రవి, బార్నాల దుర్గారావు, కాకర్ల బాబాజీ, పంచాయతీ పెద్దలు, యువత జీరు దామోదర్, కలుపన చందు, అలుపన రాం, నయన తేజ, అనంత్, వాసు, రాము దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కి వినతిపత్రం సమర్పించిన డా. యుగంధర్ పొన్న

సంఘమిత్రను పునర్నియమించండి
రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకోండి
బాబు కుటుంబానికి సహాయం చేయండి



శతఘ్నిన్యూస్:గంగాధర్‌నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ కార్వేటినగరం మండలం కొట్టార్వేడు గ్రామపంచాయతీలో 19 సంవత్సరాలుగా సంఘమిత్రగా పనిచేసిన జోసెఫ్ ను అక్రమంగా, దురుద్దేశ పూర్వకంగా ఉద్యోగం నుండి తొలగించారని, అతనిని తిరిగి సంఘమిత్రగా నియమించి బిపి, గుండె సంబంధమైన, షుగర్ తో బాధపడుతున్న జోసెఫ్ కి న్యాయం చేయాలనీ కోరారు. ఇదే గ్రామ నివాసి రాజశేఖర్ 2021 వ సంవత్సరంలో పాముకాటుతో మరణిస్తే ప్రభుత్వం నుండి రావలసిన భీమా ఇంతవరకు మంజూరు కాలేదని, ఈ కుటుంబానికి కూడా న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఇదే గ్రామానికి చెందిన బాబు అతని భార్య వేద ఇరువురు అనారోగ్యంతో మరణించారని, సహజ మరణానికి రావలసిన ప్రభుత్వ ఆర్థిక సహాయం ఇంతవరకు అందలేదని, వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు బుజ్జి, ప్రధాన కార్యదర్శి దేవేంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ ఉన్నారు.

జనసైనికుడు యర్రంశెట్టి రాజా కుటుంబాన్ని పరామర్శించిన జనసేన

శతఘ్ని న్యూస్: అమలాపురం రూరల్ మండలం ఇటీవలే ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మృతి చెందిన జనుపల్లి గ్రామానికి చెందిన(ఏ.వేమవరప్పాడు రోడ్డులో) జనసైనికుడు యర్రంశెట్టి రాజా(22) కుటుంబ సభ్యులను పరామర్శించిన అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవనీయులు డిఎంఆర్ శేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగ సతీష్, అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు, జనపల్లి మాజీ సర్పంచ్ వాకపల్లి శ్రీను, జనపల్లి ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి చిన్ని, ఏ వేమవరం సర్పంచ్ రావూరి భాస్కరరావు, ఏ వేమవరప్పాడు ఉప సర్పంచ్ వాకపల్లి వెంకటేశ్వరావు నాయకులు ఆర్. డి.ఎస్ ప్రసాద్, మేడిశెట్టి నాగేశ్వరావు, నల్లా వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రాజేష్ తదితరులు పరామర్శించడం జరిగింది.

ప్రసూతి వైద్యురాలిని నియమించండి: నిడదవోలు జనసేన

శతఘ్ని న్యూస్: నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో.. గైనికాలజీ విభాగంలో.. ప్రసూతి వైద్యురాలిని నియమించమని కోరుతూ.. సోమవారం తూర్పు గోదావరి జిల్లా.. రాజమహేంద్రవరం జిల్లా కలక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కవిత ను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన కార్యదర్శి మరియు సంయుక్త కార్యదర్శులు తులచినబాబు, కాకర్ల నాని, ఉలుసుసౌజన్య, పోలిరెడ్డి వెంకట రత్నం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

జనసేనలో చేరిన వెంకటనగరం గ్రామ మహిళలు

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామ మహిళలు జనసేనపార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై టీడీపీ పార్టీ నుంచి మాజీ మహిళా మండలి ప్రెసిడెంట్ వంకా కొడమ్మతో పాటుగా 30 మంది మహిళలను సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మీకు ఏ విధమైన సహాయం కావలసి వచ్చిన అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని గెడ్డం బుజ్జి వారికి భరోసా కల్పించారు.

జనసైనికునికి అండగా జనసేన

శతఘ్ని న్యూస్: పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండలానికి చెందిన జనసైనికుడు అభిషేక్ ఇటీవలరోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో ఉండి.. హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకొన్న జనసేన పార్టీ ఇంచార్జీ గేదెల చైతన్య హాస్పిటల్ కి వెళ్లి.. అభిషేక్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని జనసేన పార్టీ తరపున 20వేల రుపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అభిషేక్ పూర్తిగా కోలుకునే వరకూ జనసేన పార్టీ, జనసైనికులు అందరూ అండగా ఉంటామని చైతన్య భరోసా ఇచ్చారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 24 మే 2022



టెట్ పరీక్ష వాయిదా వేయాలి..!: వేముల వినయ్ కుమార్ డిమాండ్

★తెలంగాణ ప్రభుత్వం జూన్ 12 నిర్వహించే టెట్ పరీక్ష వాయిదా వేయాలని జన సేన పార్టీ మధిర నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు వేముల వినయ్ కుమార్ డిమాండ్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ మధిర నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు వేముల వినయ్ కుమార్ సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. తెలంగాణలో టెట్ పరీక్ష నిర్వహించే రోజే ఆర్.ఆర్. బి పరీక్ష ఉన్నందన టెట్ పరీక్ష ను వాయిదా వేయాలని విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రా రెడ్డినీ, తెలంగాణ ప్రభుత్వాన్ని వేముల వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. జూన్ 12వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆర్.ఆర్.బి పరీక్ష నిర్వహిస్తున్నందున.. అదే రోజు తెలంగాణ ప్రభుత్వం టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) నిర్వహిస్తున్న నేపథ్యంలో లక్షల మంది నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారనీ.. ఒక పరీక్ష రాస్తే మరొక పరీక్ష నష్టపోయే అవకాశం ఉన్నదని.. అదే జరిగితే లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడతారని అన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన కోరారు.

కనిగిరిలో క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి మండలంలో మండల అధ్యక్షుడు కొలిపర్తి శ్రీనివాసులు అధ్వర్యంలో జనసేన క్రియాశీలక కార్యకర్తలకు సభ్యత్వ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి, సాయి, చంటి, రాజేష్ పాల్గొన్నారు.



గుప్పెడు గంగకు జనం కటకట

శతఘ్ని న్యూస్: మదనపల్లె, గుప్పెడు నీరు కోసం పల్లె ప్రజల గొంతు ఎండిపోతోంది. దాహార్తి తీరే దారి లేక జనం డబ్బాలు కట్టుకొని బిందెలు పట్టుకుని చెరువులు, బావుల వెంట పరిగెత్తాల్సిన దుస్థితి ఏర్పడింది. బీదా బిక్కి కూడా నెలకు ఆరేడు వందల రూపాయల ఖర్చు పెడితే తప్ప గొంతు తడిసే దారిలేని పరిస్థితి, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పల్లెల్లో తాండవిస్తోంది. నీటి కొరత తీరుస్తామని హామీలు ఇచ్చిన నేతలు గద్దెనెక్కాక జనం గోడు పట్టించుకోక పోయారు. ఊటచెలమలో, బావుల్లో రంగుమారిన, పాచిపట్టిన నీరే దిక్కవుతోంది. తాగునీరు అందించే బోర్లు రక్షిత పథకాలు ఏళ్ల తరబడి పని చేయకున్నా నిధులు లేకపోతే మేమేం చేస్తాం అంటూ గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉత్త చేతులు చూపిస్తోంది. పల్లె ప్రజలు మండువేసవిలో తాగునీటికి అల్లాడిపోతున్నారు. మంచినీటి పథకాలు లేక కొన్ని చోట్ల ఉన్నవి మూలనపడి, మరికొన్నిచోట్ల దాహార్తితో జనం అలమటిస్తున్నారు. నెత్తిన బిందెలు పట్టుకొని మహిళలు బావులు, చెరువులకు వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. కూలీ, నాలీ చేసుకుని బ్రతికే బడుగు బలహీన జీవులు సైతం ఆర్ఓ ప్లాంట్ కి వెళ్లి మంచినీళ్లు కొనుక్కోవాల్సి వస్తోంది. తాగునీరు అందించే రక్షిత పథకాలు ఏళ్ళ తరబడి పని చేయకపోయినా మరమ్మతులు ఊసుఎత్తని పాలకుల నిర్లక్ష్యం సాక్షిగా రాష్ట్రవ్యాప్తంగా పల్లె ప్రజలు తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. రాష్ట్రంలోఎక్కడ చూసినా నీటికోసం జనం పడుతున్న కష్టాలే కనిపిస్తున్నాయి. నీటికి నీటికోసం కేటాయించాల్సిన నిధులను విద్యుత్ ఛార్జీల బకాయిలకు దాదాపు తొమ్మిది వందల కోట్లను మళ్లించి నీటి పథకాల నిర్వహణ పై నిర్లక్ష్యం చేయడమే ఈ యొక్క దుస్థితికి కారణమని చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి దారం అనిత అన్నారు.

కాపులు, జనసైనికుల పోరాటం సఫలం

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, పి గన్నవరంలో, విధులలో ఉన్న ఎస్సై సురేంద్ర చేసిన అతి ఘోరమైన తప్పిదానికి తిరుపతి జనసేన నాయకులు చింతకాయల కృష్ణయ్య మాట్లాడుతూ... "కాపులు, జనసైనికులు పోరాడిన ఫలితమే ఆయనను వేకెన్సీ రిజర్వ్ పంపే ప్రయత్నం సఫలం సఫలమైనదిగా మనము భావించి సంతోషించాలి. అందుకే కాపులు బలిజ ఒంటరి తెగలు, ఏ వ్యవస్థ, ఏ వర్గమైనా మన కులస్తుల పై అక్రమంగా దాడి చేసి, కేసులు పెడితే మనమందరము ఐక్యతతో పోరాడితే, ఇలాంటి ఫలితాలే వస్తాయి అనేది మరొక నిదర్శనం. ఈ విషయంలో తిరుపతి నుంచి నేను, ఎక్కువగా స్పందించి, ఎస్పి డిఎస్పి లతో మాట్లాడి, మన వాళ్లందర్నీ సంఘటితపరచి, పోరాడే విధంగా నా ప్రయత్నం జరిగిందని నేను చాలా సంతోషిస్తున్నాను. అందుకే మనము చీమలదండు గాని, ఏనుగుల గుంపులుగానీ మనము ఉదాహరణగా తీసుకొని మనం ప్రతిఘటించాలని నేను మిమ్మల్ని అందరిని కోరుచున్నాం" అని అన్నారు.

అంధకారంలో ఇంద్ర నగర్

★విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసిన రాహుల్ సాగర్

శతఘ్ని న్యూస్: ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు పట్టణంలోని ఇంద్ర నగర్ (కుర్ని కళ్యాణ మంటపం) పక్కన ఉన్న మొదటి లైన్ గత వారం రోజుల నుంచి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో అంధకారంలో ఉన్నట్లు జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ సాగర్ మాట్లాడుతూ.. విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ఇంద్ర నగర్ వాసులు రాత్రి వేళలో తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. అదేవిధంగా ద్విచక్ర వాహనంలో వచ్చే ప్రయాణికులు కూడా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని.. కనుక విద్యుత్ అధికారులు ఇంద్ర నగర్ లో ఉన్న విద్యుత్ సమస్య పై స్పందించి వెంటనే పరిస్కారం చేయాల్సిందిగా రాహుల్ సాగర్ కోరారు.

రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు శ్రీమతి హసీనా బేగం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా జనసేన పార్టీ మహిళా సమీక్షా సమావేశం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ వీర మహిళ విభాగం రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు శ్రీమతి హసీనా బేగం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వీర మహిళ సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి అరుణ రాయపాటి, ప్రాంతీయ కమిటీ సభ్యులు శ్రీమతి పెండ్యాల శ్రీలత, శ్రీమతి పసుపులేటి పద్మావతి, శ్రీమతి కుప్పాల జ్యోతి, పాణ్యం ఇంచార్జి శ్రీ చింతా సురేష్ బాబు గారు, వీర మహిళలు పాల్గొన్నారు.